నీరు లేక ఎండిన మొక్కజొన్నపంట

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఎస్.బూర్జవలస గ్రామానికి చెందిన రైతు ఎస్.అప్పలనాయుడు సుమారు ఎకరా పొలం లో మొక్క జొన్న వేశానని మంగళవారం కలిసిన విలేకర్ తో మాట్లాడుతూ రైతు ఆవేదన వివరించారు. నాకు చేతికి వస్తుంది అనే పంట నీరు లేక మొక్క జొన్న పంట ఎండి ఎడారి గా మారిందని అన్నారు. ఎకరాకు 30వేల రూపాయలు ఈ జొన్న పండించేందుకు మదుపు అయ్యింది అని, నీరు లేక ఎండిపోయి పెట్టిన పెట్టుబడి అంతా నష్ట పోయానని, ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితి అని, వ్యవసాయ శాఖ అధికారులు ఇటువంటి నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం నుంచి ఏమయినా పరిహారం చెల్లిస్తే నా లాంటి నష్టపోయిన రైతులకు కొంత అయిన ఊరట జరుగుతుంది అని ఎగ్రికల్చరల్ అధికారులను కోరుకుంటున్నాను అని అప్పలనాయుడు పత్రిక విలేకర్ తో వాపోయారు.

రాష్టస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో బొబ్బిలి క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 10, 11, 12 తేదీల్లో ఎలమంచిలిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్టర్బ్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో బొబ్బిలి పట్టణానికి చెందిన క్రీడాకారులు పాల్గొని పథకాలు సాధించారని బొబ్బిలి తైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు వీరిలో చరిత, యశస్విని బంగారు పతకాలు సాధించగా ఆదిత్య, శివరామకృష్ణ, తన్మై, జాజిలి, జాహ్నవి, సంజన రజిత పథకాలు సాధించగా గౌతమి, సుశాన్సీ, వరలక్ష్మి దర్శత్ కాంస్య పథకాలను సాధించారని బొబ్బిలి కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ క్రీడాకారులను బొబ్బిలి తైక్వాండో క్లబ్ ప్రతినిధి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీ నాయున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: విజయ వాడ ఇంద్ర కీలాద్రిపై వేంచేసి యున్న కనక దుర్గమ్మను మంగళవారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర,నియోజకవర్గ ప్రజలం దరిపై దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ పండితుల ఆశీర్వచనాలు తీసుకొని తీర్థప్రసాదాలు సేకరించారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఒక్క నిమిషం ఆలస్యమైనా ఉపేక్షించేది లేదు
అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు
ఆర్ఐఓ సత్యనారాయణ వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నేటి నుండి వచ్చేనెల నాలుగో తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని ఆర్ ఐ ఓ మజ్జి సత్యనారాయణ తెలియజేశారు. విద్యార్థులు గంట ముందుగా తమ యొక్క సెంటర్ల వద్దకు హాజరు కావాలని, ఎట్టి పరిస్థితుల్లో సెల్ఫోన్, ఎలక్ట్రికల్ సంబంధించిన వస్తువులను తీసుకురావద్దని తెలియ జేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 78 సెంటర్లను కేటా యించడం జరిగిందని, వాటిలో ప్రైవేటు కళాశాలలు 42, ప్రభుత్వ కళాశాలలో 36 గా గుర్తించామన్నారు .ఇప్పటికే సంబంధిత కళాశాలన్నింటిలో కూడా సీసీ కెమెరాలు పర్యవేక్షిం చడం జరి గిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు అవుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 53,189 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలియజేశారు. పరీక్షల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ 4 సిట్టింగ్ స్క్వాడ్ 10 వీరితో పాటు ప్రత్యేక అధికారులను నియమించమన్నారు. వీటితో పాటుగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో మౌలిక వస్తువులు కల్పించామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏఎన్ఎంతో కూడిన ఆరోగ్య బృందం ఉంటుందన్నారు. విద్యార్థులు మానసిక ఆందోళనలకు గురి కాకుండా పరీక్షలు రాయాలని తెలియజేశారు.

రోత పుట్టించిన పట్టభద్రుల ఎన్నికలు
లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల తీరుని చూసి ప్రజలు నివ్వెరపోతున్నారని, ఈ ఎన్నిక ప్రజల్లో రోత పుట్టించిందని, ఇదే పద్ధతుల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు జరిగే పద్ధతి ఉంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి శాశ్వతంగా సమాధి కట్టినట్టేనని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బాబ్జి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ అసమర్థత మరోసారి బయట పడిందని, పోటీలో ఉన్న నాయకులు తమకు ఇష్టమొచ్చిన రీతిలో ప్రచారం, పంపకాలు చేసారని, ప్రధానంగా అధికార పార్టీ నేతల చర్యలు అంతులేనిస్థాయిలో జరిగాయని ఆరోపించారు. పట్టభద్రుల ఎన్నికల్లో కనీస విద్యార్హతలు లేని వారితో ఓట్లు వేయించడం విడ్డూరమని, ఎన్నికలు అపహాస్యంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. దర్జాగా దొంగ ఓట్లు వేసినా, రిగ్గింగ్ జరిగినా, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మౌనం ఎందుకు వహించిందో అర్థంకాలేదని, రాజకీయ పార్టీల బరితెగింపుని అడ్డుకునే నాధుడు లేనిపరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకి అతీతంగా హుందాగా విద్యావంతులతో జరగవలసిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు పంచాయితీ ఎన్నికలను మరిపించాయని భీశెట్టి ఆరోపించారు. సామాన్యులు,నిజాయితీ పరులు ఎన్నికల్లో పనికిరాని స్థితికి రాజకీయాలని దిగజార్చారని మండిపడ్డారు.

పాఠశాల, అంగన్వాడి చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు వితరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని కాపు సోంపురం గ్రామంలో గల ఎస్సార్ పెట్రోల్ బంకు యాజమాన్యం వారు 3వ వార్షికోత్సవం సందర్భంగా మరుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారులకు పుస్తకాలు, పెన్సిల్, ఒక స్కేలు రెండు పెన్నులు, ఒక స్టీల్ కంచం, ఒక స్టీల్ గ్లాసు, ఎనిమిది కోడి గుడ్లు చొప్పున మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ బంకు యజమాని రెడ్డి దేముడు బాబు, సేల్స్ మేనేజర్ మహమ్మద్ షరీఫ్, బంక్ మేనేజర్ సతీష్, నాయుడు, ప్రధానోపాధ్యాయులు అలమండ రాము, అంగన్వాడి టీచర్, వార్డు మెంబర్, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా పుస్తకాలు, పెన్నులు వితరణగా అందజేసిన ఎస్సార్ పెట్రోల్ బంక్ యజమాని రెడ్డి దేవుడు బాబుకి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

విశాలాంధ్ర-గజపతినగరం : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓట్లు పోలవ్వడానికి కృషిచేసిన వారందరికీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం గజపతినగరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎక్కువ శాతం ఓట్లు వేయించే విధంగా తమ వంతు బాధ్యత తీసుకొని యువతను ఉత్తేజపరిచి పట్టభద్రుల ఓటర్ గా చేర్పించిన నాటినుండి ఈరోజు ఎక్కువ శాతం ఓట్లు వేయించి కష్టపడి పనిచేసిన గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు జే సి ఎస్ ఇన్చార్జులు, పిఎసిఎస్ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు , సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

టీబీ నియంత్రణపై ప్రతి ఒక్కరు కృషి చేయాలి
ఎస్ కోట యూనిట్ అధికారి డా. భాగ్యరేఖ

విశాలాంధ్ర-జామి: టీబీ నియంత్రణపై వైద్య శాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ కోట టీబీ యూనిట్ అధికారి డా. ఎస్.భాగ్యరేఖ తెలి పారు. టీబీ హెల్త్ మేళా కార్యక్రమాల పరిశీలనలో భాగంగా ఆమె మండలంలోని మోకాసా కొత్తవలస, జన్నివలస, వెన్నె, జామిబి3 హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో మాట్లాడుతూ టీబీ అనేది ఒక వ్యాధి మాత్రమేనని, దాని పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. టిబి నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆమె హాజరై ఎమ్ఎల్ హెచ్ ఓలు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బందికి పలు విషయాలపై అవగాహన కల్పించారు.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి
ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పలు చర్యలు చేపడుతున్నామని విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం నెల్లిమర్ల వాటర్ వర్క్స్ ప్రాంతాలను నగర పాలక వర్గం సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఎమ్మెల్యే కోలగట్ల పరిశీలించారు. బావులలో నీటిమట్టాలు, పంపింగ్ విధానం, జనరేటర్ పనితీరు తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019 సంవత్సరం మే నెలలో తాము అధికారం చేపట్టిన దగ్గరనుంచి మంచినీటి సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని అన్నారు. త్రాగు నీటి కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదని ఉద్దేశ్యంతో తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తాము అధికారంలో చేపట్టిన దగ్గర్నుంచి మూడు వేసవి కాలాలలో కూడా రోజు విడిచి రోజు నీరు అందిస్తున్నామన్నారు. నీటి సరఫరాలో అసౌకర్యం లేకుండా చూస్తున్నామన్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్లే త్రాగు నీటి విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాలేదన్నారు. గత పాలకులకు, ప్రస్తుత తమ పాలన కు ప్రజలు తేడాని గమనిస్తున్నారని అన్నారు. 2019 సంవత్సరంలో తాము అధికారంలోకి వచ్చే సమయంలో ఐదు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా అయ్యేది అని అన్నారు. తాము అధికారం చేపట్టిన తర్వాత రోజు విడిచి రోజు నీరు సరఫరా చేస్తున్నామని, ఈ విషయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ సహకారం మరువలేనిదని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కొరత లేకుండా చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో 200 రూపాయల కనెక్షన్లను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అర్హత ఉండి 200 రూపాయలకే కొళాయి కనెక్షన్లు పొందులేనివారు తక్షణం ఆయా డివిజన్ల కార్పొరేటర్లను సంప్రదించాలని చెప్పారు. అపార్ట్మెంట్లు, గ్రూప్‌హౌస్‌లలో కొళాయి కనెక్షన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవికాలంలో తాగునీరు సమృద్ధిగా ఉండాలన్న ఉద్దేశంతో చంపావతి వాటర్ వర్క్స్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నామన్నారు. అవసరమైతే తోటపల్లి నుండి నీటిని రప్పించేందుకు అధికారులతో సంప్రదింపులు జరిపేమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ పర్యటనలో నగర మేయర్ వెంపడా పు విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్‌లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, పార్టీ నగరపాలక అధ్యక్షులు ఆశపు వేణు, పార్టీ జోనల్ ఇంచార్జ్ లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,నగరపాలక ఈఈ కె.శ్రీనివాసరావు,డి.ఈ.అప్పారావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డు మల్లంపేట గ్రామంలోని గత కొన్నేళ్లుగా నిలిచిన ప్రాతి పదికన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ సావు వెంకట మురళీ కృష్ణరావు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేసిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్దే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డ్ కౌన్సిలర్ తెంటు పార్వతి, 23వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపు రామారావు, వైసిపి నాయకులు పొల వెంకటరమణ, బబ్లూ (సంతోష్), మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా రామ భక్తులకు. భద్రాచలం సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు. విజయనగరం డిపో మేనేజర్ శ్రీనివాసరావు. తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29న విజయ నగరం నుండి భద్రాచలం ప్రత్యేక అల్ట్రా డీలక్స్ సర్వీసు, బయలుదేరి మరుసటి రోజు ఉదయం ఐదు గంటలకి భద్రాచలం చేరునని మరల అదే రోజు సాయంత్రం భద్రాచలం నుండి విజయనగరం వరకు చేరునని తెలిపారు ఈ సర్వీసు కొరకు విజయనగరం నుండి భద్రాచలం నకు టిక్కెట్ ధర పెద్దలకు రు.840/-, పిల్లలకు రు.455/-గా నిర్ణయించడం జరిగిందన్నారు టిక్కెట్లు కావలసినవారు UP.3123 DOWN.3124 సర్వీసు నెంబర్ లు ద్వారా ఆర్టీసీ కాంప్లెక్స్ నందు రిజర్వేషన్ కౌంటర్ లో గానీ, WWW.APSRTCONLINE.IN వెబ్ సైట్ ద్వారా గానీ అడ్వాన్సు రిజర్వేషన్ చేసుకొనవచ్చును.విజయనగరం నుండి భద్రాచలం (Ser no.3123) భద్రాచలం నుండి విజయనగరం (Ser no.3124) కావునా యావన్మంది భక్తులు ఈ ప్రత్యేక బస్సును వినియోగించు కోవలసింది గా కోరుచున్నాం. వివరాలకు సంప్రదించవలసిన నెం. 7382920648, 7382924083 డిపో మేనేజరు శ్రీనివాసరావు తెలిపారు.

పార్టీని కించపరిస్తే బహిష్కరణ తప్పదు
ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు
పార్టీ నుంచి చింత కాశీనాయుడు బహిష్కరణ



విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో ఇప్పలవలస గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చింత కాశీనాయుడు గత సంవత్సరం కాలంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనక పోవడం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కించుపరిచే విధంగా మాట్లాడడం దృష్టిలో ఉంచుకొని అధిష్టానం ఆదేశాలమేరకు ఆయన్ని పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. మంగళవారం ఆయన అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశ కార్యక్రమంలో పైవిధంగా స్పందిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి అభ్యర్థికి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు బలపరిచిన పట్టపద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు సోమవారం మెంటాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఎలక్షన్లో ఓటును వినియోగించుకున్న మనపార్టీ కార్యకర్తలకు, నాయకులకు, పట్టభద్రులకు, నిరుద్యోగులకు, ఉద్యో గస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో జరిపిన కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక ఆంధ్ర పోలీసులకు, ఎన్నికల సిబ్బం దికి, మండలస్థాయి అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పోరిపి రెడ్డి అప్పలనాయుడు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇద్దరువలస సర్పంచ్ రాయిపల్లి రామారావు జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నకర్నాయుడు వైస్. యం.పి.పి సారిక ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పొట్టంగి అచ్యుతరావు, మండల సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్, వైకాపా సీనియర్ నాయకులు దాట్ల హనుమంతరాజు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్కనిమిషం ఆలస్యమైన పరీక్షలకు అనుమతి లేదు

చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి రేణుక

విశాలాంధ్ర-సీతానగరం: నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల్లో ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షలకు అనుమతి లేదని స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి రేణుక తెలిపారు. మంగళవారం పరీక్షల నిర్వహణపై విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు జోగమ్మపేట ప్రతిభాకళాశాలలో కూడా పరీక్షలు జరుగుతాయన్నారు. తమ పరీక్షా కేంద్రంలో జనరల్ తో పాటు వృత్తి విద్యాకోర్సుల పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. డైరీ, ఎంఎల్ టి,ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్), సిఈటి, ఓఏ, ఎంఎస్ఏటి వృత్తివిద్యాకోర్సులను చదివేవారి పరీక్షలు తమ సెంటర్లో జరుగుతాయని తెలిపారు. నేటి నుంచి ఈనెల 29వరకు సాధారణ పరీక్షలు జరగ్గా, ఏప్రిల్ 1వరకు వృత్తి విద్యాపరీక్షలు జరుగుతుందన్నారు. సెంటర్లో 16సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే 144సెక్షన్ ఉత్తర్వులు తహశీల్దార్ ఎన్వీ రమణ జారీ చేసినట్లు చెప్పారు. సీతానగరం పి హెచ్ సి వైద్యులు శిరీష, ఉషారాణిలు వైద్య సదుపాయాలను కేటాయించారని చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు కేవలం హాల్ టిక్కెట్, పెన్ మాత్రమే తీసుకొనిరావాలని, మిగిలిన వాటిని లోపలికి అనుమతించమని చెప్పారు. పరీక్ష సమయంలో సెల్ ఫోన్ వాడటానికి అనుమతి లేదని చెప్పారు. ఇంటర్ బోర్డు అందజేసిన సాధారణ సెల్ ఫోన్ మాత్రమే చీఫ్ సూపరింటెండెంట్ వాడాలి తప్ప మిగిలిన సిబ్బంది ఎవరూ సెల్‌ఫోన్ వాడటానికి అను మతి లేదన్నారు. ఆమెతో పాటు డిపార్ట్‌మెంటల్ అధికారి దొగ్గ తవిటి నాయుడు, కాంట్రాక్టు అధ్యాపకులు రామా రావు, రామకృష్ణ తది తరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా జోగమ్మపేట ప్రతిభా కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రానికి చీఫ్ సూప రింటెండెంట్ గా ఇదే కళాశాల ప్రిన్సిపాల్ పోల వెంకట నాయుడును నియమించారు. డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఎస్. భాస్కరరావును బోర్డ్ అధికారులు నియమించారు. ఇక్కడ సాదారణ కోర్సుల పరీక్షలు మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. జంబ్లింగ్‌తరహాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రెండు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ నీలకంఠం తెలిపారు. పరీక్షల సమయంలో జెరాక్స్ షాపులను కూడా మూసివేయాలని ఇప్పటికే అదేశాలు జారీచేశామన్నారు.

పటిష్ఠ భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులు తరలింపు

విశాలాంధ్ర-పార్వతీపురం: సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జిల్లాలో పూర్తయ్యాక 24పోలింగు బూతు లను సోమవారం రాత్రి స్తానికజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని పోలింగ్ అధికారుల నుండి స్వీకరించారు.24పోలింగు బూతుల బ్యాలెట్ బాక్సులను తీసుకున్న అనంతరం వాటిని అర్ధరాత్రి దాటిన తరువాత పటిష్ట బందోబస్తు మధ్య విశాఖపట్నంకు తరలించారు. అన్ని చర్యలు చేపట్టారు. జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారి జరిగిన ఎన్నికలే కాకుండా స్తానిక ఎన్నికల తరహాలో జరగడం, పెద్దఎత్తున పోలింగుకు ఓటర్లు రావడం ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలక్టర్ నిషాంత్‌కుమార్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. వారితో పాటు జాయింట్ కలెక్టర్ ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు, ఐటీడిఏ పీఓ విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ మహల్, సీతమ్మపేట ఐటీడిఏ పీహో నవ్య, జిల్లా అదనపు ఎస్పీ దాక్టరు దిలీప్ కిరణ్, డిఎస్పీలు సుభాష్, నాగేశ్వరరావు, కృష్ణారావు తదితరులు అహర్నిశలు శ్రమించి తగు చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని అన్నిశాఖలఅధికారుల, సెక్టోరియల్ అధికారులు, మండల, గ్రామ అధికారులు ఉద్యోగుల సమష్టి కృషి పలితంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

జగనన్న ఇళ్ళ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం: జగనన్న ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ జానకీరామ్, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సెక్రటరీ పీటర్ పాల్ పిలుపునిచ్చారు. మంగళవారం లబ్దిదారులతో మాట్లాడారు. ఇళ్లు నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని లేదంటే రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రతిభ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి మృతి

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేట ప్రతిభ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి బోన్ క్యాన్సర్ వ్యాధితో సోమవారం రాత్రి విశాఖపట్టణంలో మృతి చెందారు. పూర్వ విశాఖజిల్లా ఆరకువాలీకీ చెందిన చిక్కా సుశాంత్ ఇక్కడ 8వతరగతి నుండి చదువుతున్నాడు. జనవరి నుంచి ఆరోగ్యం బాగోలేకపోవడంతో అతన్ని ఆసుపత్రిలో జాయిన్ చేయగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధి లక్షణాలు నిరద్ధరించారని దీంతో అప్పటి నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడని ప్రిన్సిపాల్ పోల. వెంకట నాయుడు తెలిపారు. మంగళవారం విద్యార్థి తాతగారి ఊరు జ్వాలాముఖిలో అంత్యక్రియలు నిర్వహించారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా ఇదే కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న గౌడు సుమంత్ అనే విద్యార్థి గతనెలలో మేడపై నుండి జారిపడి కాలు విరిగి ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఒకే ఏడాదిలో ఇద్దరు గిరిజనవిద్యార్థులలో ఒకరు మృత్యువాత పడగా మరోవిద్యార్థి తీవ్రగాయాలతో ఫైనల్ పరీక్షలకు హాజరుకాలేక పోతుండటం గమనార్హం. దీనిపై తల్లిదండ్రులు, గిరిజన సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈపాటశాలను గిరిజన ఉన్నతాధికారులు. సందర్శన చేస్తే ఎన్నో అంశాలు వెలుగులోకి వస్తాయని వారు చెప్పడం గమనార్హం.

నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

విశాలాంధ్ర-పాలకొండ: నులి పురుగుల నివారణతో ఆరోగ్యం కలుగుతుందని పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పాలకొండ పట్టణం నీలమ్మ కాలనీ యు.పి.హెచ్.సి వద్ద, భామిని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో సబ్ కలెక్టర్ మంగళ వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ శ్రీకాకుళం జిల్లా పరిధిలో భామిని, సీతంపేట, పాలకొండ, వీరఘట్టం మండలాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యం మహా భాగ్యం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథ రావు మాట్లాడుతూ 1-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అర మాత్ర, 2-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలలో 1 మాత్ర గుండ చేసి ఇవ్వటం జరిగిందని అన్నారు. 19 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి 400 ఎం.జి అల్బెండజోల్ ఒక మాత్ర చొప్పున ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల్లో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మంగళ వారం మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీ వరకు నిర్వహించే మాప్ అప్ కార్యక్రమంలో మాత్రలు అందించి మింగించడం జరుగుతుందని అన్నారు. మాత్రలు తీసుకోవడంతో పాటు పిల్లలకు చేతుల పరిశుభ్రత, చెప్పులు ఉపయోగించుట, బహిరంగ మల విసర్జన నిర్మూలన వంటి విషయాలపై ఆరోగ్య అవగాహన కల్పించామని చెప్పారు. 482 అంగన్వాడీ కేంద్రాలు, 364 విద్యా సంస్థలు, 27 ప్రైవేట్ పాఠశాలలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. కె.విజయ పార్వతి, పాలకొండ కమీషనర్ ఎస్. సర్వేశ్వరావు, డిటిసిఓ డా.ఏ.శ్యామ్ కుమార్, జిల్లా ఇమ్యూనైజేశన్ అధికారి డా. టి. జగన్మోహన రావు, భామిని ఎం.పి.పి తోట సింహాచలం, పాలకొండ ఎం.పి.పి బి.భాను గురుకులం ప్రిన్సిపాల్ ఎం. విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

హాల్‌టిక్కెట్‌కని వెళ్ళి.... అనంతలోకాలకు...

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో మక్కువ నుండి సంబర రోడ్డులో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి మృతిచెందిన సం ఘటన జరిగింది. మండలంలోని మరిపివలస గ్రామానికి చెందిన కోటబాలు దబ్బగడ్డ గ్రామానికి చెందిన కార్తీక్ ఇద్దరు ఇంటర్మీడియట్ ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్నారు. పరీక్షల నిమిత్తం హాల్ టికెట్ కోసం కాలేజీకి వెళ్లి తిరిగివస్తుండగా మక్కువ సమీపంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకు దగ్గర వీరు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పటంతో వెనక కూర్చున్న కోటబాలు అక్కడికక్కడే మృతిచెందాడు. కార్తీక్ కు స్వల్పగాయాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు సమాచారం.

మన్యంలో టిటిడి దేవాలయ నిర్మాణాలకు నిధులు మంజూరు
ఈఈ సిహెచ్ రమణ

విశాలాంధ్ర-సీతంపేట: మన్యం ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ గ్రామాలలో రూ.10 లక్షలతో 11 దేవాలయాలు మంజూరు కాబడ్డాయని సిహెచ్ రమణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కళావతి సూచనలతో దేవాలయ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని మంజూరు అయిన గ్రామాలలో త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హిమరక మోహనరావు, కె కాంతారావు, సర్పంచ్, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మమ అనిపించిన మండల సమావేశం...
ఎంపీపీ శెట్టి పద్మావతి

విశాలాంధ్ర-కురుపాం: ఓ వైపు మూడు నెలల కాలం పూర్తి కావటం మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వెరసి మంగళవారం నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి చర్చ లు ,ఆమోదాలు లేకుండా నే మమ అనిపించేలా పూర్తి చేశారు. ప్రతీ మూడు నెలల కోసారి సర్వసభ్య సమావేశం నిర్వహించాలన్నా నిబంధనలు కోసం ఎంపీడీవో వివి శివరామప్ప జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ దృష్టి కి తీసుకుని వెళ్లి ఆయన సూచనలు మేరకు ఎలాంటి ఆమోదాలు ,ప్రతిపాదనలు లేకుండా పూర్తి చేసామని ఎంపీడీవో తెలిపారు.

నాటకీయంగా డొంకాడ అరెస్ట్...
వేడెక్కిన కురుపాం రాజకీయం

విశాలాంధ్ర-కురుపాం: తెలుగుదేశం పార్టీ నాయకులు ,మాజీ ఎఎంసి చైర్మన్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ అరెస్ట్ అత్యంత నాటకీయంగా పోలీసులు చేపట్టడంతో ఒక్కసారి గా కురుపాం నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జియ్యమ్మవలస మండలం కొదమ పంచాయతీ పోలింగ్ బూత్‌లో జరిగిన ఘర్షణ రాష్ట్ర స్థాయిలో సంచలనం కావడంతో ఆయనపై పోలీసులు అప్పట్లో వివిధ రకాల కేసులు నమోదు చేశారు. సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా బైండోవర్‌గా ఎస్ఐ కళాధర్ అరెస్ట్ చేశారు. కొద్ది సమయంలో ఆయన తప్పించుకు పోయారని ఉన్నతాధికారులు కు సబ్ ఇన్స్పెక్టర్ సమాచారం అందించారు. సోమవారం ఉదయం నుండి మంగళ వారం మద్యాహ్నం వరకు కనిపించకుండా పోయిన డొంకాడ రామ కృష్ణ తన లాయర్, అనుచరులతో చినమేరంగి పోలీసుస్టేషన్ కు వచ్చిన తర్వాత సిఐ సత్యనారాయణ, డిఎస్పీ కృష్ణారావులు పోలీసు వాహనం లో పాలకొండ తరలించే ప్రయత్నం చేసి కొద్దిదూరం వెళ్లి తిరిగి చినమేరంగి స్టేషన్‌కు తీసుకుని వచ్చారు. విషయం నియోజకవర్గంలో హల్చల్ కావటంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన మేరంగి పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సంఘటన కవరేజ్ చేసేందుకు వెళ్లిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కు పోలీసులు అనుమతించక పోవటం ,డొంకాడ రామకృష్ణ పై ఎలాంటి సెక్షన్ లు పెట్టి అరెస్ట్ చేశారు అన్న విషయం కూడా వివరాలు పోలీసులు తెలుపకపోవడంతో మరింత చర్చాంశనీ యమైంది. తమ నాయకుడిని విడుదల చేసేవరకు విడిచి పెట్టేది లేదంటూ తెలుగు దేశం పార్టీ కేడర్ చినమేరంగి పోలీసుస్టేషన్ ఎదుట నిలబడి నిరీక్షణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

ఇంటర్ విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల ధర్మవరం హైస్కూల్ ప్లస్ (ఇంటర్) విద్యార్థినులకు అదే పాఠశాలలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న రహీం షేక్ లాల్ పరీక్ష సామాగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ధర్మవరం జిల్లా పరిషత్ ఇంటర్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి హెచ్ ఎం రహీం షేక్ లాల్, పాఠశాల పిఎంసి చైర్మన్ తగరంపూడి రమణ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో పాఠశాల ఇంఛార్జి హెచ్ఎం రహీం షేక్ లాల్ చేతుల మీదుగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు రైటింగ్ ప్యాడ్, పెన్సిల్, ఎరేజర్, బ్లూ పెన్స్, స్కేల్ తదితర పరీక్షల సామాగ్రి, హాల్ టికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రహీం షేక్‌లాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా పరీక్షలకు హాజరౌతున్న ధర్మవరం హైస్కూల్ ప్లస్ విద్యార్థినులకు పరీక్షల సామాగ్రి, హాల్ టికెట్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ రమణ, ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, డి.శ్రావణి, సబీనా బి,శాంతకుమారి, జయ, అనంతలక్ష్మి, రమేష్, పేరి నాయుడు, సిబ్బంది ఎంవిఆర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

శ్రీకోటమ్మవారిని దర్శించుకున్న ఎంపిపి, జెడ్పిటిసి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, కొత్త గోపాలపల్లి గ్రామంలో శ్రీకోటమ్మతల్లి జాతర సందర్భముగా అమ్మ వారిని ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పిటిసి ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఐదుకూరి సుధారాణి తదితరులు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం.పి.టి.సి గుమ్మడి సన్యాసప్పడు, వార్డు మెంబర్ రంధి వెంకట గణేష్, స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు దేవి, పోతనాపల్లి మాజీ సర్పంచ్ పోతయ్య, నాయకులు అల్లూరి కిషోర్ రాజు, వాకాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఏటీఎం సేవలను ప్రారంభించిన డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర-వేపాడ : జిల్లా కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో మొబైల్ ఏటిఎం సేవలను డిసిసిబి చైర్మన్ చిన్నశ్రీను రామనాయుడు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు ఏటీఎం సేవలను అందజేయాలని ఉద్దేశంతో మొబైల్ ఏటిఎం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో జనార్దన్, జీఎం ,ఏజీఎం బ్యాంక్ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

20న విశాఖలో ప్రాంతీయ డాక్ అదాలత్

పోస్టల్ సూపరింటెండెంట్ ఈశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : విశాఖపట్టణం పోస్టల్ రీజియన్ పరిధిలోని తపాలా వినియోగదారుల వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం దృష్ట్యా ఈ నెల 20న విశాఖలో ప్రాంతీయ స్థాయి డాక్ అదాలత్ నిర్వహించనున్నట్లు విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎ. ఈశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.వి.పి. బస్ స్టాండ్ పక్కనున్న పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయంలో 20వ తేదీ ఉదయం 11.00 గంటలకు 109వ అదాలత్ జరుగుతుందని, తపాలా వినియోగదారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులను ఈ నెల 16వ తేదీ లోగా 109వ తపాలా అదాలత్, డబ్ల్యు. నాగార్జున కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్టణం- 530017 అనే చిరునామాకు పంపించాలని సూచించారు.

గురుకులం విద్యార్థినిలకు క్షయవ్యాధిపై అవగాహన

పాఠశాలలో వైద్య పరీక్షలు మందులు పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 12 వెల్నెస్ సెంట్రల్లో అలాగే వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు మంగళవారం క్షయ వ్యాధి పై పిహెచ్సి వైద్యాధికారి రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని 12 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి చిన్న చిన్న రుగ్మతలను గుర్తించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యు.ఉషారాణి, పి.హెచ్.సి సి. హెచ్.ఓ అంజనేయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్మీడియెట్ పరీక్షలు

విశాలాంధ్ర-వంగర: బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మద్దువలస జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ రావు, కామర్స్ లెక్చరర్ ఈశ్వరరావు తెలియజేశారు. ఈనెల15 నుండి 29 వరకు ఇంటర్మీడియట్, ప్రథమ, ద్వితీయ పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలకు ఈ మండలంలో గలమారు కాలేజీలకు సంబంధించిన 452 మంది విద్యార్థులు పరీక్షలు మద్దువలస జూనియర్ కాలేజీలోనే వ్రాయనున్నట్లు మద్దువలస జె.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇందులోఇంటర్మీడియట్ ప్రథమసంవత్సరం విద్యార్థులు మద్దువలస జూనియర్ కాలేజ్, మద్దువలస జెవిఎస్ బాలయోగి గురుకుల కాలేజ్ విద్యార్థులు, వంగర కస్తూర్బా బాలికల కాలేజ్ విద్యార్థులు 245 మంది, ఇంటర్ సెకండియర్ రెండు కాలేజ్ విద్యార్థులు మాత్రమే మద్దువలస కాలేజ్‌లో 207 మంది విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సర ఎగ్జామ్స్ రాయనున్నారు. వంగర కేజీబీవీ కి ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం కు ప్రభుత్వం అను మతిన్వటం వల్ల ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు మాత్రమే పరీక్షలు మద్దువలస కాలేజ్‌లో వ్రాయ నున్నారు. మద్దువలస జూనియర్ కాలేజ్ విద్యార్థులు, మద్దువలస అంబేద్కర్ రెసిడెన్షియల్ జూనియర్ మహిళా కాలేజ్ విద్యార్థులు, మాత్రమే ప్రథమ, ద్వితీయ, పరీక్షలు అందరూ మద్దువలస జూనియర్ కాలేజ్ లో వ్రాయనున్నారు. బుధవారం నుంచి వ్రాయనున్న ఇంటర్ పరీక్షలకు మద్దువలస జూనియర్ కాలేజ్ లో తొమ్మిది రూమ్స్‌లో, సీసీ కెమెరాలు మధ్యను ఎగ్జామ్స్ వ్రాయనున్నారు. మంగళవారం నాటికే పరీక్షలకు అన్ని సిద్ధంచేసినట్లు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నారాయణ రావు, కామర్స్ లెక్చరర్ ఈశ్వరరావు తెలియజేశారు. మొత్తం ఈ పరీక్షలకు 16 మంది ఇన్విజిలేటర్లు ఉన్నారు.

జెఎన్‌టియూ జివిలో ముగిసిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : జెఎన్ టియూ జివి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్, నందు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యం లో రెండు రోజులు పాటు జరిగిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం మంగళవారం ముగిసింది. ఈ నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియంనకు గౌరవ అతిథిగా హాజరైనటువంటి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడితే ఎటువంటి పనిలోనైనా విజయాన్ని సాధించవచ్చు అని, ఎన్నో అవకాశాలు మనకు అందుబాటులో ఉన్నాయి వాటిని సరిగ్గా ఉపయోగించుకొంటే భవిష్యత్తులో ఎంతో స్థాయి ని చేరుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి వి.పి.ట్రాన్స్కో , సూపరింటెండెంట్ ఇంజనీర్ బి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులను ఉద్దేశించి జీవితం లో ప్రతి దాని ఒక్కటి చేసుకోవాలని తెలిపారు. ఎటువంటి పనిలోనైనా విజయాన్ని సాధించవచ్చని తెలియజేశారు. సమయాన్ని నిరుపయోగం చేసుకోకూడదు అని ,ప్రతి పని లోను రాణించే విధంగా ఉంటే కచ్చితంగా గొప్ప స్థాయికి వెళ్లగలుగుతాము అని అన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా డాక్టర్.వి.ఎస్.వకుళ , అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇ.ఇ.ఇ విభాగం వ్యవహరించారు. ఈ సదస్సు లో ఇ.ఇ.ఇ విభాగాధిపతి ఎ.పద్మజ పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (కాంట్రాక్ట్), మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోండి

అధిక ఉష్ణోగ్రతలపై అప్రమత్తం... కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా, వడగాలుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో కోరారు. ఎల్‌నినో కారణంగా అధిక ఉష్ణోగ్రతలు, పొడి గాలులు వీచే అవకాశం ఉందన్న వాతావరణ శాస్త్రవేత్తల సూచనలను బట్టి ప్రతీఒక్కరూ, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండ వేడిమి ఉండే సమయాల్లో వీలైనంతవరకు బయటకు రాకుండా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చే పక్షంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈ వేసవిలో బాలుగా ఉన్న కాటన్ దుస్తులను, తెలుపురంగు దుస్తులను ధరించడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా వడదెబ్బకు గురైతే, తక్షణం చికిత్సను అందించేందుకు అవసరమైన మందులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

చేయకూడనివి :

- ఎండవేడిమి ఉండే సమయాల్లో వీలైనంతవరకు బయటకు రాకుండా ఉండాలి.
- ఎక్కువగా ఎండ కాసే ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు మధ్య బయట తిరగకూడదు. అధికయిన ఎండలో పనిచేయడం లాంటివి చేయకూడదు.
- ఈ వేసవి కాలంలో చల్లని శీతల పానీయాలను త్రాగకూడదు.
- రోడ్ల ప్రక్కన అమ్మే కలుషిత ఆహారాన్ని తినకూడదు.
- మాంసాహారాన్ని, మసాలాలను తగ్గించాలి.
- మద్యం సేవించకూడదు.

పాటించాల్సిన జాగ్రత్తలు :

- ఎండ వేడి నుంచి రక్షణ కల్పించేందుకు టోపీలు, గొడుగులు లాంటి పరికరాలను వినియోగించాలి.
- బయటకు వెళ్లేటప్పుడు నీళ్లు త్రాగి వెళ్లాలి. అలాగే తమ వెంట మంచినీటిని ఉంచుకోవాలి. బయటనుంచి వచ్చిన వెంటనే గ్లాసుడు నీళ్లు త్రాగాలి
- వదులుగా ఉన్న కాటన్ దుస్తులను, తెలుపు రంగు దుస్తులను ధరించాలి.
- గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి.
- ఎక్కువగా ద్రవపదార్థాలను, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ లాంటి ద్రావకాలను తీసుకోవాలి.

వడదెబ్బ అంటే ఏంటి ?

- ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా 104.9 డిగ్రీల వరకు పెరిగిపోయి, దానిని నియంత్రించే శక్తిని శరీరం కోల్పోవడమే వడదెబ్బగా పరిగణిస్తారు. నిర్లక్ష్యం చేస్తే ఇది ప్రాణాంతకమవుతుంది.

వడదెబ్బ లక్షణాలు:

- శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం, వణుకు పుట్టడం, మగత నిద్ర, కలవరింతలు, తలనొప్పి, తల తిరగడం, ఫిట్స్, పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితి.

వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ఎవరైనా వడదెబ్బకు గురి అయితే, వారిని నీడలో ఉంచి, చల్లని గాలి తగిలేలా చేయాలి.
- తడి గుడ్డతో తుడిచి శరీరాన్ని చల్లబరిచేందుకు ప్రయత్నించాలి.
- ఉప్పు కలిపిన మజ్జిగను, గ్లూకోజ్, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలను ఇవ్వాలి.
- వడదెబ్బకు గురై, అపస్మారక స్థితికి చేరినవారికి మాత్రం నీరు త్రాగించకూడదు.
- వారిని వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలి.

విజయనగరంలో 'ఆర్ఆర్ఆర్ ఆస్కార్' సంబరాలు

టైగర్ ఎన్టీఆర్ అభిమానులు వైస్ ప్రెసిడెంట్ శ్రీను, సూరిబాబు,అప్పలరాజు,సురేష్, ప్రసాదు,శ్రీను,ఎం రమేష్,ఏ గౌరీ, పాపారావు,రాము,సురేష్, సిహెచ్ వాసు, జి రాము,చుక్కా రవి, కనపాక సూరిబాబు, పైడ్రాజు, దుర్గారావు, లింగమూర్తి, రొయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంచలనాల తెలుగు దర్శకులు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి ప్రపంచ సినీ ప్రేక్షకుల మన్ననలు పొందిన ఆర్ఆర్ఆర్ చిత్రంలో నాటు నాటు పాటకు ప్రపంచ సినీలోకంలో అత్యంత ఉన్నతమైన ఆస్కార్ అవార్డు దక్కించుకున్న శుభతరుణంలో.. నందమూరి తారక రామారావు సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కుమార్, యు.శ్రీను మరియు అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం%ఒ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కోయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్ సంయుక్తంగా స్థానిక ఎన్.సి.ఎస్. థియేటర్ లో మంగళవారం సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మినీ ఫ్యామిలీ సినీయర్ అభిమాని కె. కృపారావు, థియేటర్ అసిస్టెంట్ మేనేజర్ కుమార్ కేక్ ను కట్ చేసి వేడుకలను జయహో నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్.టి.ఆర్.సేవా సమితి వ్యవస్థాపకులు ఎం.అప్పారావు, మరియు అంజనీ పుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ.. ఇంతవరకు సినీ చరిత్రలో తమతమతో తమ నటనా విశ్వరూపంతో "విశ్వ విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు", మెగాస్టార్ చిరంజీవి తెలుగు వారి ఖ్యాతిని పెంచారు. ఆ తరువాత తమ నటనా ప్రతిభకు తార్కాణమైన ఆర్.ఆర్.ఆర్. చిత్రంలో నటనతో అలరించి గ్లోబల్ స్టార్స్ అయ్యారని అన్నారు. తెలుగుకు అచ్చమైన సాంప్రదాయమైన పదాలతో నాటు నాటు పాటను రచించిన చంద్ర బోస్, దానికి వీనుల విందైన సంగీతాన్ని అందించిన ఎం.ఎం.కీరవాణి కు ఈ సినిమాకు పనిచేసే ప్రతీ సినీ కార్మికుడుకు పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్లోబల్ స్టార్స్ రామ్ చరణ్, యంగ్

లీజు చెల్లించరు, చేపలుంచరు...

రాత్రి వేళల్లో అక్రమంగా చేపల వేట చేసి దోచుకొంటున్నారు

విశాలాంధ్ర-వంగర: మద్దువలస డ్యాం వద్ద కొండదరు రాత్రి వేళల్లో అక్రమంగా మత్స్య సంపదను దోచుకొంటున్నారు. సంబంధిత అధికారులు, పోలీసులు, లీజు చెల్లించకుండా, డ్యాం చేపలు వేటచేయకూడదని హెచ్చరికలు జారీచేసినప్పటికీ, రాత్రి వేళల్లో చేపలు అక్రమంగా మత్స్యసంపదను కొల్లగొడుతున్నారన్న విమర్శలున్నాయి. శివారాం పటు. వర్షనం ప్రాంతానికి చెందిన ముగ్గురిని వంగరలో ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని, మారలా,డ్యాంలో వేటచేస్తే పూరుకోబోడి లేదని, పోలీసులు హెచ్చరిస్తూ, పూరి కత్తులు కట్టించి విడిచి పెట్టినట్లు తెలిసింది. అయితే మండలంలో గల ఏకో ఒకటి, రెండు రేవుల్లో తప్ప, మొత్తం దాదాపు 10 నుండి, 15 రేవుల వరకు ఫిషరీస్ సభ్యులు, సభ్యులు కాని వ్యక్తులు కూడారాత్రి వేళల్లో, పూర్తిగా మద్దువలస డ్యాంలో గల నీటినంతటిని, మద్దువలస ఇంజనీరింగ్ అధికార్లు విడిచిపెడుతుండటంతో, డ్యాం ఎండిపోతుండటంతో డ్యాంలో ఉన్న చేపలను వెంట వెంటనే అక్రమంగా చేపలు వేటలు చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు సర్వత్రా ఆరోపణలున్నాయి. అర్ధరాత్రి వేటలు చేసి వేకువన నాలుగు గంటల నుండి, ఐదు గంటల లోపల వేటచేసిన మత్స్య సంపదను పార్వతీపురం, బొబ్బిలి తదితర పట్టణ ప్రాంతాలకు తరలించి సొమ్ముచేసుకొని జేబులనింపు కొంటున్నారన్న విమర్శలున్నాయి. డ్యాంలో మత్స్యసంపదను వేటచేయాలంటే, ప్రభుత్వానికి లీజు ముందుగా కొత్త ఫిషరీస్ సొసైటీ నీకారం. సొసైటీ వారుకాని, వారి తరుపున ఎవరైనను సొసైటీ వారు ఇష్టంతో లీజు చెల్లించవలసి ఉంటుంది. అయితే గత ఏడాది కి సంబంధించిన 1431 ఫసలీ లీజు సొమ్ము 12 లక్షల రూపాయల వరకూ, అంతేకాకుండా, గతజలము 1428 లీజు నిధులు సుమారుగా 9.50 లక్షల రూపాయలవరకూ ప్రభుత్వానికి చెల్లించాలని వున్నప్పటికీ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి.

బ్యాడ్మింటన్ క్రీడాకారున్ని సన్మానించిన ఎమ్మెల్యే సోదరులు

విశాలాంధ్ర-బొబ్బిలి : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని క్రీడల్లో రాణించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణు గోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ ఎస్.వి. మురళీ కృష్ణారావు అన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కోట అపర్ల బాబాను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇరువురు కలిసి పుష్ప గుచ్చం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రొద్దుటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొని పురుషుల సింగిల్ విభాగం నుంచి గెలుపొంది నేషనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అర్హత సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనతను సాధించిన అపర్ల బాబాను పట్టణంలో క్రీడాకారులంతా ఆదర్శంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. నేషనల్ స్థాయిలో జరగబోయే బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న అపర్ల బాబాకు ఆర్థిక సహాయంగా ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు గారు 20, వేల రూపాయలు అందజేశారు. నేషనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని గెలుపొంది విజయనగరం జిల్లాకు బొబ్బిలి నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి అన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు (విస్సు), సంకర సాయి రమేష్, పిడి వెంకట్ నాయుడు, ఇంటియాజ్,క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని భవనాలు ...

విశాలాంధ్ర-కురుపాం: మూడేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి నోచుకోని పాఠశాల భవనాలు తక్షణమే ప్రారంభించాలని గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు అరిక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో నీలకంఠపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నూతన భవనానికి 4.30కోట్ల మంజూరు చేశారని ఆ భవనాలు నిర్మాణం మూడేళ్ల క్రితం పూర్తి అయినప్పటికీ నేటికీ ప్రారంభించక పోవడం వల్ల విద్యార్థులు పాత భవనంలో చాలీచాలని గదులలో నానా ఇబ్బందులు పడుతూ చదువులు కొనసాగిస్తున్నారు. అదే విధంగా నూతన భవనం ప్రారంభోత్సవం జరగకపోవడం తో పాఠశాల అస్తవ్యస్తంగా మారుతుంది. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవాలని గిరిజన అభ్యుదయ సంఘం తరుపునకోరారు.

మెరపలను సత్కరించిన జెడ్పి చైర్మన్ చిన్నశ్రీను

మెరపలను సత్కరిస్తున్న జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కేజీపూడి మాజీ సర్పంచ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకుడు మెరపల సత్యనారాయణను పంచాయతీరాజ్ జోనల్ ఇన్‌ఛార్జిగా 3 జిల్లాలు (శ్రీకాకుళం, పార్వతీపురం (మన్యం), అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రభుత్వం నియమించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ మేరకు ఆయన మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను)ను మర్యాదపూర్వకంగా కలవగా మెరపల సత్యనారాయణకు దుస్సాలువ కప్పి సత్కరించారు. అలాగే ప్రభుత్వం ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జ్ మెరపల సత్యనారాయణ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో నాపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు(సతీష్) వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర-గజపతినగరం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎక్కువ శాతం ఓట్లు పోలు అవ్వడానికి కృషిచేసిన వారందరికీ గజపతినగరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన విశాలాంధ్ర విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎక్కువ శాతం ఓట్లు తమ వంతు కృషిచేసిన యువకుల ఉత్తేజపరిచి పట్టభద్రుల ఓటరుగా చేర్పించిన నాటి నుండి నేటివరకు ఎక్కువ శాతం ఓట్లు కష్టపడి పని చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆన్‌లైన్ ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికైన పోర్ట్ సిటీ విద్యార్థి ప్రాజెక్టు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇన్‌స్పైర్ అవార్డుల కోసం పదవ తరగతి లోపు విద్యార్థులకు జాతీయస్థాయిలో ఎన్ ఐ ఎఫ్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన ఆన్లైన్ విభాగ ప్రదర్శనలో పోర్ట్ సిటీ పాఠశాలకు చెందిన ఏ గిరిజయ ప్రదర్శించిన వాయిస్ కంట్రోల్ వీల్ చైర్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్టు ద్వారా వికలాంగులకు, వృద్ధులకు చాలా ఉపయోగపడుతుంది. దీనికి సంబంధించి మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజు శివ మాట్లాడుతూ తమ విద్యార్థి నిజజీవితంలో కొందరికి ఉపయోగపడే ప్రాజెక్టును ప్రదర్శించడం మరియు ఆ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం చాలా గర్వంగా ఉందన్నారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం సలహా మేరకు ఈ ప్రాజెక్టును ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంటి ప్రిన్సిపాల్ గిరిజారాణి అకాడమిక్ అడ్వైజర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొన్నారు. ...

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి కి గాయాలు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం దిబ్బగుడ్డివలస మలుపు వద్ద ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొని పాకు గ్రామం బి తేజ(24) తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీ శీతలమాత(సంతానలక్ష్మి) అమ్మవారి జాతరకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో వెలిసి యున్న శ్రీ శీతల మాత (సంతానలక్ష్మి) అమ్మవారి 39వ జాతర సందర్భంగా మంగళవారం అమ్మవారు ఆలయంలో చీపురుపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి తిరుమల, జెడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, శిరీష దంపతులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతానం లేని వాళ్ళు తప్పని దర్శించుకోవాలి చాలు. సంతానం కలుగుతుంది. మాకు ఎంతో విశ్వాసం తప్పక దర్శించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. భక్తి తో పూజలు జరుపుకోవచ్చన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యులు ప్రభాత్ కుమార్, కంద్యాన వసంత్, కండపు ఫ్లవర్, కోనూరు సుధాకర్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుఖ వ్యాధులపై అవగాహన...

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, స్వాతి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ జైల్లో ఖైదీలకు వారికి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ మరియు సుఖవ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జె. రామేశ్వర్ ప్రభు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వంటి సుఖవ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం పి.బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సబ్ జైల్ సూపరింటెండ్ టి. దుర్గారావు, సుఖ వ్యాధుల చికిత్స కేంద్రం కౌన్సిలర్ డి. శ్రీనాథ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్. మేనక, సాతి పాల్గొన్నారు.

ఫోన్ సిగ్నల్స్ లేక సచివాలయ సిబ్బంది పాట్లు

చెట్ల కింద ఫోన్లతో విద్యార్థులు, ఉద్యోగుల కుస్తీలు



విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పడి సుమారు 3 సంవత్సరాల ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ కొన్ని సచివాలయాలకు ఇంటర్నెట్ సదుపాయం లేదనడంలో ఎటువంటి సందేహం లేదు. మండలంలోని కొండ గంగుబూడి గ్రామ సచివాలయంలో ఉద్యోగుల సెల్‌ఫోన్‌లకు సిగ్నల్ లేకపోవడమే కాకుండా, సచివాలయానికి ఇంటర్నెట్ సదుపాయం కూడా లేకపోవడం చాలా దారుణమని సిపిఎం నేత చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. సిగ్నల్ కోసం సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ జి. అరుణ,డిజిటల్ అసిస్టెంట్ కె. సంతోషి, సౌజన్య సెల్ ఫోన్లు పట్టుకుని చెట్లకింద కుస్తీలు పడుతున్నారు. సెల్ ఫోన్ సిగ్నల్, ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వలన ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని సిపిఎం నేత చల్లా జగన్ ప్రభుత్వాన్ని,అధికారులను డిమాండ్ చేశారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: అర్హులైన నిరుపేదలందరికీ పక్కా ఇళ్లు వెంటనే ఇవ్వాలని కోరుతూ మంగళవారం జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి ఎస్వి రమణమూర్తిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గదుల వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలు, మధ్యతరగతి, బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ కులాలకు చెందిన 80 శాతం మంది దినసరి కూలీలుగాను, వ్యవసాయ కూలీలు గాను, ఆటో రిక్షా కార్మికుల గాను జీవితాలు గడుపుతున్నారని, జిల్లాలో ఇల్లు లేక అద్దె ఇంట్లో నివసించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం పేదరికం నిర్మూలన సొంత ఇంటి కల కోసం వేల కోట్లతో భూమిని కొనుగోలు చేసి కాలనీలు పేరుతో ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అయితే హుదూద్ తుఫాను వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన విపత్తుల వల్ల నష్టపోయిన ప్రజలకు సారిపల్లి, లంకపట్నం, సోనియా నగర్, మొదలగు ప్రాంతాలలో నిర్మించిన ఇళ్లను ఇప్పటికి కూడా ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం గృహ వసతి కల్పన కోసం వేల ఎకరాలు కేటాయించినప్పటికీ జిల్లాలోని పేదలకు ఇల్లు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు మలిచర్ల దుర్గారావు, కార్యదర్శి ఎస్ఎస్ రెడ్డి, యువ నాయకులు పట్నాల వెంకటేశు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్ మృతి బాధాకరం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మంచి తనానికి, క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన వైసిపి కంటోన్మెంట్ జోనల్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ దూబే మృతి వ్యక్తిగతంగానే కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళ వారం పార్టీ జోనల్ కార్యాలయంలో దివంగత వినోద్ కుమార్ దుబే సంస్మరణ సభ జరిగింది. ముందుగా వినోద్ కుమార్ దూబే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరకాల మిత్రుడు, తన కుటుంబ సభ్యుడిగా ఉండే వినోద్ కుమార్ దుబే అకాల మరణం తీరని లోటని అన్నారు. తన రాజకీయ జీవితం ప్రారంభం నాటి నుండి దూబే తన వెంటే నిలిచారని అన్నారు. కంటోన్మెంట్ జోనల్ పరిధిలోని పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువ రానివన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కోలగట్ల తమన్న శెట్టి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, విజయ శంకర్ దుబె, తమ్ము పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కోటమ్మతల్లి పోతు పండుగ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, కొట్టాం గ్రామదేవత శ్రీ కోటమ్మతల్లి పోతు పండుగ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని గద్దె గుడిలో శ్రీ కోటమ్మ ఉత్సవ మూర్తిని పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకుని సంప్రదాయంగా పసుపు, కుంకుమలతో పాటు చీరలు, రవికెలు సమర్పించారు. కోటమ్మవారి పోతు పండుగ పురస్కరించుకుని పలువురు భక్తులు సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి, లవకుశ, వెంకటరమణమూర్తి, నారద మహర్షి, యమ ధర్మరాజు, చిత్రగుప్తుడు వంటి వేషధారణలు వేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలాగే గరగల నృత్యం, బిందెల నృత్యం, దేవతామూర్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న చెంచుల కాలనీ చర్చ్‌లో మంగళవారం వి.జి. స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 గవర్నర్ కర్రోతు సత్యం హాజరై మాట్లాడారు. ప్రజలంతా హెచ్ 3ఎన్ 2 వైరస్‌తో కూడిన ఫ్లూ జ్వరాలతో బాధపడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ప్రజలకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పి.జి.స్టార్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ.కామేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ కాంత, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిషేక్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, డిస్ట్రిక్ట్-102 క్యాబినెట్ సెక్రటరీ టి.చిరంజీవిరావు, ప్రముఖ సంఘ సేవకులు, మాజీ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ డాక్టర్

ఎ.ఎస్.ప్రకాశరావు, క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎ. తిరుపతిరావు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి. హెచ్.రమణ), సభ్యులు రవి, శ్రీను, రాజు పాల్గొన్నారు.

వడదెబ్బపై ఉపాధి కూలీలకు అవగాహన

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని సోంపురం గ్రామంలో గల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు మంగళవారం సచివాలయ వైద్య సిబ్బంది వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో గల రంగయ్య చెరువులో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వైద్య సిబ్బంది చేరుకొని వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి ఎలా ఉపయోగించాలో చెప్పారు. అనంతరం గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ క్షయ వ్యాధి గురించి వివరించారు. టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను అందించడం జరుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త (ఏఎన్ఎం) స్వప్న కుమారి, ఎమ్.ఎల్.హెచ్. పి.ఆశా కార్యకర్త తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి/అల్లూరి జిల్లా

రక్తహీనత నివారణకు నులిపురుగు మాత్రలు మేలు

విశాలాంధ్ర - దేవీపట్నం: జాతీయ నులిపురుగులు దినోత్సవంను పురస్కరించుకుని రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో 11 మండలాలలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలు అందరికీ నులిపురుగు మాత్రలు సరఫరా చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రంపచోడవరంలోని గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో నులిపురుగుల మాత్రలు పంపిణీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతులు మీదుగా బాలికలకు మాత్రలు అందజేసి మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఎం అండ్ ఓ డాక్టర్ అనూష, డాక్టర్ నరేష్, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు, మలేరియా అధికారి రామకృష్ణ, ఎం పి హెచ్ ఓ లు పీటర్, సంతోష్ రాజ్, హె వి సీతాయమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కొని గిరిజనులు సంపూర్ణ ఆరోగ్యవం తులుగా జీవితాన్ని గడపాలని మానవ హక్కుల మిషన్ ఉత్తరాంధ్ర డివిజన్ అధ్యక్షుడు డిటివిఎన్ స్వామి అన్నారు. మానవహక్కుల మిషన్ జిల్లా అధ్యక్షుడు సల్లంగి సూర్యనా రాయణ ఆధ్వర్యంలో లంబసింగి ప్రభుత్వ పాఠశాల వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణిలు ముఖ్య అతిథులుగా హాజరవగా స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిని పి.మారెమ్మ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, వైకాపా నాయకుడు నూకరాజు, మానవ హక్కుల మిషన్ బృందం సభ్యులు సత్యనారాయణ, ముత్యాలమ్మ, రమణమ్మ, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట

విశాలాంధ్ర - మాకవరపాలెం: ఇసుక అక్రమ తవ్వకాలకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. జంగాలపల్లిలో సర్పానదిని ఆనుకున్న భూముల్లో ఇసుక అక్రమ తవ్వకాలపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఇసుక తవ్వకాలు చేపడుతున్న ప్రాంతాలకు ఎలాంటి వాహనాలు వెళ్లకుండా జేసిబితో కందకాలు తవ్వించినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోండి

విశాలాంధ్ర - కొయ్యూరు: అగ్నిబాధిత కుటుంబాలకు దాతలు సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని చింతపల్లి ఏఎంసీ చైర్పర్సన్ రాజులమ్మ కోరారు. మండలంలోని అంతాడ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో శనివారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకిళ్ళు దగ్ధమై మూడు కుటుంబాల గిరిజనులు నిరాశ్రయులయ్యారు. ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలను ఏఎంసీ చైర్పర్సన్ రాజులమ్మ, జడ్పిటిసి నూకరాజు, ఎంపీటీసీ అప్పారావు స్థానిక సర్పంచ్ చంద్రరావు గంగాధర్, సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు బియ్యం చీరలను పంపిణీ చేశారు.

డి వార్మింగ్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో 6660 మందికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయడం జరుగుతుందని మాకవరపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సీతారామలక్ష్మీ తెలిపారు. మంగళవారం డీవార్మింగ్‌డే పై పిహెచ్‌సి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్ల లోపు వారికి తప్పనిసరిగా ఈ మాత్రలు వేయాలన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నీలావడి అగ్ని గంగమ్మ యాత్రకు పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర - పార్వతీపురం: ఆంధ్రా ఒడిశా సరిహద్దు గ్రామమైన నీలావడిలో వెలిసిన అగ్నిగంగమ్మ యాత్రకు భక్తజనం పోటెత్తారు. పార్వతీపురం మన్యం జిల్లాకు 40 కిలోమీటర్ల దూరంలో ఉండే జాతరకు మంగళవారం ఆంధ్రా, ఒడిశా గ్రామాలు నుండిభక్తులు పెద్దఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. పార్వతీపురం నుండి ఆర్టీసీ బస్సులు ఒడిశా సరిహద్దు గ్రామాల వరకూ నడిపారు. ఆంధ్ర, ఒడిశాలో ఇదే పెద్దజాతరగా చెప్పవచ్చు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలోని కొత్తపేట మన్నార్ రాజగోపాలస్వామి వారి ఆలయం దగ్గర బుధవారం మహిళా ఆరోగ్య వికాస్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని వికాస తరంగిణి జిల్లా కోఆర్డినేటర్ ఎస్. శకుంతల తెలిపారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో మహిళల క్యాన్సర్‌కు సంబంధించి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. 35 నుంచి 65 సంవత్సరముల వరకు ప్రతి మహిళ సర్వేకల్ అండ్ బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9490107787 నెంబరును సంప్రదించాలని సూచించారు.

శ్రీ దారగంగమ్మను తాకిన సూర్యకిరణాలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఎస్.కోట గ్రామదేవత శ్రీ దారగంగమ్మను సూర్యకిరణాలు మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో తాకాయి. ఈ విషయం తెలుసుకున్న భక్తులు శ్రీ దారగంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి పసుపు, కుంకుమలు సమర్పించారు. అర్చకులు అగ్నిహోత్రం రాజగోపాలాచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజలు నిర్వహించారు.

రావివలస పీహెచ్‌సీలో ఆశా డే

విశాలాంధ్ర - బెలగాం: గరుగుబిల్లి మండలం రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. ఈ మేరకు ఆయన పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి వాటిని గ్రామాలలో ఏ విధంగా వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నదీ రివ్యూ చేశారు. ఎనీమియా ముక్త భారత్, ఇందులో గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పర్యవేక్షణ, హై రిస్క్ గర్భిణీల బర్త్ ప్లానింగ్, కిషోర బాలికల హెల్త్ స్క్రీనింగ్, యుక్త వయస్సు వివాహాలు తద్వారా వచ్చే ఆరోగ్యపై ప్రభావాన్ని క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె. అరుణకుమారి, కె. కార్తీక్, సూపర్ వైజర్లు ఎస్ఎస్ ప్రకాష్, ఎం. సన్యాసమ్మ, జయ గౌడ్ పాల్గొన్నారు.

టీడీపీ నేత పార్థివదేహానికి నివాళులు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని సొంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అలాగే వియ్యంపేట సమితి మాజీ ఉపాధ్యక్షులు, అధ్యక్షులుగా పని చేసిన రాజకీయ కులవృద్ధుడు జాగరపు రామునాయుడు (87) తుదిశ్వాస విడిచారు. మంగళవారం సోంపురం గ్రామంలో తన ఇంటి వద్దకు చేరుకొని జాగరపు పెదరామునాయుడు పార్థివ దేహానికి శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ళ లలిత కుమారి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యానిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్లు పూలమాలలు వేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత్ కుమార్ మాట్లాడుతూ జాగరపు రామునాయుడు ఇక లేరని మాట తెలుగుదేశం పార్టీకి మా కుటుంబానికి తీరని లోటని. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, నీలకంఠరాజుపురం మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు, నిరుజోగి అమ్మతల్లినాయుడు, ఎల్.కోట మండలము మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాటు నాటు పాటకు గంట్రెడ్డి అభినందనలు

విశాలాంధ్ర - బొబ్బిలి: నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆ చిత్ర యూనిట్ కెప్టెన్ రాజమౌళికి రచయిత చంద్రబోస్‌కి సంగీత దర్శకులు ఎంఎం కీరవాణికి, చిత్ర యూనిట్కు స్థానిక కార్టూనిస్టు గుంట్రెడ్డి భాస్కరరావు భాను తన చిత్రం ద్వారా అభినందనలు తెలియజేశారు.

ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలంలోని ఆమజ్జిరా ముదుపేట గ్రామంలో పెద్ద మొక్కవాని చెరువు పనులను ఎపివో సంకాబత్తుల హరినాథ్ పరిశీలించారు. ముందుగా మస్టర్స్ తనిఖీ చేశారు. కొలతల ప్రకారం రెండు పూటలా పని చేస్తే 257 రూపాయలు కూలి గిట్టుబాటు అవుతుందన్నారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ లో తప్పనిసరిగా హాజరు, ఫొటో అప్లోడ్ చేస్తేనే వేతనాలు వస్తాయని మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. వేసవి ఎండలకు త్రాగునీరు, నీడ తప్పనిసరి ఉండాలన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బొబ్బిలి : జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం పట్టణంలో పారాది ఎంపీటీసీ అభ్యర్థి బంటుపల్లి దివ్య ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్క వీర మహిళలకు పవిత్రమైనటువంటి తులసి మొక్కలను అందజేశారు. ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో యామిని, రమ్య, లక్ష్మీ, నాగమణి, హేమలత, నీలిమ, దీపిక పాల్గొన్నారు.

వైభవంగా సీతారామకళ్యాణం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో సీతారాలము కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నవమి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సీతారాములకు వేదమంత్రాల నడుమ అర్చకులు కన్నులపండువగా కళ్యాణ మహోత్సవం గావించారు. ఈ వేడుకల్లో ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంఈఓ తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలను ఎంఈఓ త్రినాధరావు తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్లు పరిశీలించారు. ఈ పరీక్షలకు ఇంటర్మీడియేట్ మొదటి, రెండవ సంవత్సరం కలిపి 448 విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణ గదులు, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సదుపాయం, ఫ్యాన్స్, పోలీస్ బందోబస్తు, వైద్య సౌకర్యం తదితరాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి.జ్యోతి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీకి క్యాలెండర్ అందజేసిన సామల

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం డివిజనల్ పోలీస్ సూపరిం టెండెంట్ ఏ.సుభాష్‌కు ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెం డర్‌లను రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం అందజేసారు. పార్వతీపురం డివిజన్ పరిధిలోని ఫ్రెండ్లీ పోలీస్, తదితర కార్యక్రమాలను చక్కగా అమలు చేస్తున్నట్లు సింహాచలం తెలిపారు.

డొంకాడ అరెస్ట్‌తో వేడెక్కిన రాజకీయం

విశాలాంధ్ర - కురుపాం: తెలుగు దేశం పార్టి నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ ,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ అరెస్ట్‌తో కురుపాం నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. అరెస్ట్ వార్త తెలిసిన వెంటనే తెలుగు దేశం పార్టి ఇన్చార్జి తోయక జగదీశ్వరి, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ లంకగోపాలం, మండల కన్వీనర్ పల్ల రాంబాబు, మాజీ జడ్పీటీసీ మం గమ్మ, నాయకులు చినమేరంగి పోలీసు స్టేషన్‌కు చేరుకుని పోలీసు అధికారులుతో చర్చ లు జరిపారు. డొంకాడ రామకృష్ణకు ధైర్యం చెప్పారు.